# నాంచారమ్మ కథ

శ్రీమతి
కొమ్మూరి పద్మావతీదేవి

"నాంచారమ్మ అలా మారిపోయిందేం?"

"నాంచారమ్మ నోట్లో నాలుకే ఉన్నట్టు లేదు."

"నాంచారమ్మ కూడా మారిందంటే ఏదో ప్రళయం రానున్నదన్నమాటే!"

నాంచారమ్మలో వచ్చిన పరివర్తనకు కారణం ఏమిటని వారం రోజులుగా ఇదే అందరం అనుకుంటున్నాము. మాట్లాడుకుంటున్నాము. కొందరు గుసగుసలు కూడా మొదలుపెట్టేశారు నాంచారమ్మను చూడగానే. నాంచారమ్మ ఇలాగ మారిపోవడం చాల చిత్రంగా ఉంది. సత్యవతికి కవల పిల్లలు పుట్టినప్పుడూ—సుభద్ర మొగుడు ఒక సినిమా ఎక్స్ట్రాను లేవదీసుకుపోయినప్పుడూ—వరలక్ష్మి అత్తగారు బావిలో పడినప్పుడూ—మైత్రేయి కోడలికి పిచ్చెక్కినప్పుడూ కూడా మాకు ఇంత ఆశ్చర్యం కలుగలేదు. ఒక రోజు మాట్లాడుకున్నాం. ఒక వారం మాట్లాడుకున్నాం. ఆ తర్వాత ఆ విషయం మర్చిపోయాము. కాని.... నాంచారమ్మ ఏదో కొత్త మనిషిగా నిత్యమూ మాకు కనిపించడంవల్ల ఏమో, ఏదో వింతగా మాత్రం ఉంది. నాంచారమ్మ ఇలా మారి నెలరోజులు కావస్తోంది గానీ—ఈ కొత్త నాంచారమ్మకు మేము అలవాటుపడనే లేకపోయాం. నాంచారమ్మ ఇలా మారిపోవడం ప్రకృతి విరుద్ధంగా—కాకి ఒక పిట్టపండు వచ్చి ప్రపంచ పరిస్థితే మారినంత విడ్డూరంగా ఉంది మా అందరికిని.

నాంచారమ్మకు యాభయి ఏళ్ళుంటాయి. ఇద్దరు కూతుళ్ళు, ఇద్దరు కొడుకులు. కూతుళ్ళిద్దరికీ పెళ్ళయి కాపురాలకు వెళ్ళి చాలా రోజులు అయింది. పెద్దకొడుక్కి పెళ్ళయి కోడలు కాపురానికి వచ్చి అయిదేళ్ళు దాటింది.

చిన్నకొడుక్కి ఈమధ్యనే పెళ్ళయింది. నాంచారమ్మ భర్త పోయిన నాళ్ళు ఇంకా కాలేదు.

నాంచారమ్మ మనిషి నిజంగా మంచిదే గాని నోరు మాత్రం మంచిది కాదు. ఆ నోటికి ఏ శాంతి అనేదే ఉండదు. నాంచారమ్మ అంటే అందరికీ ఎంతో ఇష్టమే. కానీ.... ఆమె నోటికి భయపడి అందరం వీలయినంత దూరంగా ఉండడానికి ప్రయత్నించే వాళ్ళం. కాని,...నాంచారమ్మ దగ్గర అటువంటివేవీ ఫలించేవి కావు. ఏ ఇంట్లో ఏ పేరంటం అయినా, పండగ అయినా, పిలిచినా, పిలవకపోయినా ముందుగా తయారయ్యేది. తనూ ఆ ఇంట్లో ఒకతె అయినట్టుగా వాళ్ళల్లో కలిసిపోయి చకచక అన్ని పనులు కల్పించుకుని చేసేది. నాంచారమ్మలో ఉండే స్నేహభావం, సహాయం చెయ్యడం మెచ్చుకోతగ్గదే. ఏం లాభం? ఎడా తెలిసి లేకుండా అరిచే ఆమె నోరువల్ల ఆమె ఎందుకు వచ్చిందా అనిపించేది. ఏ ఇంట్లో అయినా కాస్త జలుబు చేసిందా నాంచారమ్మ తయారు. నాంచారమ్మ నోటికి మాత్రం హద్దూ పద్దూ ఉండేది కాదు. కొత్తా పాతా, దగ్గరా దూరం, మొగ ఆడ, అనే విచక్షణ లేకుండా ఎవర్నిపడితే వాళ్ళను తోచిన మాటలు అనేసేది.

అయినదానికీ కానిదానికీ కూడా అయిన వాళ్ళనీ కానివాళ్ళనీ ఎందుకో ఒకందుకు



పండుగ సంబరం

ఫోటో: శ్రీ వి. వాసుదేవశాస్త్రి



"మీనాక్షి నాంచారమ్మను మార్చివేసింది." అన్నది రమ

ఏదో వంకన సాధించి పలిపి పారేసేది. పాపం! పెద్దకోడలు నాంచారమ్మ పోరు ఎలా భరించేదా అని ఆశ్చర్యపడి పోయేవాళ్ళం. అత్తా కోడళ్ళ మధ్యన ఎప్పుడూ పోట్లాటలు ఉండేవి కావు. నాంచారమ్మ ఎన్ని మాటలు అన్నా ఆ కోడలు నోరు మెదపకుండా నవ్వుతూ తలవంచుకుని తన్ను కానట్టు తిరిగేది. ఎదురు జవాబు చెప్పేదే కాదు. అందరితో కోడలు మీద నేరాలు చెప్పినా తలవంచుకుని సిగ్గుపడేది. "నీవు కాబట్టి వేసుకున్నావు గాని ఇంకోళ్ళయితే ఎప్పుడో పారిపోయేవాళ్ళు" అని ఎవరన్నా అంటే అత్తగారిని వెనక వేసుకుని వచ్చేది. "మా అత్తయ్య చాల మంచిదండీ! ఆ మాత్రం అనబట్టే ఈమాత్రం ఉండగలిగాను" అనేది పైగాను. ఎప్పుడేనా ఎవరితోనైనా ఎక్కువగా మాటా మాటా వచ్చినా కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించే కలుపుగోలుతనం కూడా నాంచారమ్మకు ఉండేది. ఎవ్వరూ ఎప్పుడూ విరోధం పెట్టుకుని మాటలు తిప్పకుని తిరగటానికి కూడా వీలయేది కాదు.

"నీకూ నాంచారమ్మలాంటి అత్తగారు ఉండవలసింది" అనీ అత్తలూ, "నాంచారమ్మతో చెబుతాను ఉండూ" అనే బెదరింపు ఆఖరికి పిల్లలు కూడా మొదలు పెట్టేవారు.

అలాంటి నాంచారమ్మ ఇలా మారి పోయింది. నెల్లాళ్ళ గా నాంచారమ్మలో వచ్చిన ఈ మార్పుకు కారణం ఏమిటో ఎవ్వరికీ తెలియదు. నాంచారమ్మ మహాసాధ్వీగా తయారవడం సౌమ్యంగా మాట్లాడడం, అతి ఆప్యాయంగా పలకరించడం ముక్తసరిగా మాట్లాడడం, ఎప్పుడో ఎక్కడికో రావడం అంతా మా అందరికీ అమిత ఆశ్చర్యంగా ఉంది.

కోడల్ని ఏమీ అనడం లేదు. ఎవ్వరి జోలికీ రావడం లేదు. ఎవ్వరి ఇళ్ళకూ అంతగా రావడం లేదు. వచ్చినా కుశల ప్రశ్నలు, అవతలవాళ్లు చెప్పింది వినడమూ. ఇది మరీ వింతగా ఉంది. మేమంతా చేరి నాంచారమ్మ పెద్దకోడల్ని బలవంతం చేసి చెప్పమని అడిగాము.

"ఏమో, నాకేం తెలియదండీ!" అన్నది దొంగ. తెలుసు. తెలిసీ చెప్పడం ఇష్టంలేక తప్పించుకుంది.

ఆరాదియ్యాడం ఎలాగా అని నాంచారమ్మకు చాల ఇష్టమయిన రమను గుచ్చి గుచ్చి అడిగాము. రమకు నాంచారమ్మ దగ్గిర చనువు ఎక్కువ "నా కింకో కొడుకే ఉంటే నిన్నే కోడలిగా చేసుకుందును" అనేది. మొన్న శారద ఇంట్లో పేరంటానికి వెళ్ళాము. రమ నా దగ్గిరగా చేరి నవ్వుతూ—

"కారణం తెలిసింది" అన్నది నా చెవిలో.

నా దగ్గర రమ చేరడం చూసి మా గుంపు చేరారు రమచుట్టూ. నాంచారమ్మ గానీ, కోడలు గానీ వస్తారేమో అని భయంతో రమను ఒకటే ప్రశ్నలు వేశాము.

"నాంచారమ్మ రెండో కోడలు మీనాక్షి లేదూ! మీనాక్షి నాంచారమ్మను మార్చేసింది" అన్నది రమ.

మీనాక్షి ఎలా మార్చేసిందీ ఏం చేసింది— అంటూ అందరం ఆత్రుతతో అడిగాం. ఇంటికి వెళ్ళడం సంగతే మరిచిపోయాం. నాంచారమ్మ రెండో కొడుకు చదువుకున్న పెళ్ళాం కావాలని పట్టుపట్టాడు. నాంచారమ్మ కూడా చదువుకున్న కోడలు రావాలని మోజుపడింది.

(మిగత 80 వ పేజీలో)

# కనకదుర్గ తలపోతలు

★

(23 వ పేజీ తరువాయి)

"వేదాంతసారం చెవిని వేసుకుంటూ, ఆ మహాత్ముని శుశ్రూష చేసుకుంటూ వుంటేనే పంచమహాపాతకాలూ హరించి యిట్టే పోతవి."

గురువుగారి ప్రసంగంకన్న అయోమయమైన యీ ప్రౌఢ గంభీర వచనాలతో కనకదుర్గకు తల గిర్రున తిరిగినట్లైనది. భగవంతుని యందు అతులిత విశ్వాసం కల కనకదుర్గకు— భగవంతుని పేరిట జరుగుతున్న యీ వింత ధోరణి మరీ విచిత్రమైపోయింది.

ఎలా అవుతోంది భారతదేశం! తపోధనం వెల్లివిరిసిన భ్రాంతదేశం!

మాగన్నుగా నిద్రపోయిన కనకదుర్గకు తెల్లవారుజామున యేవో మేల్కొలుపు గీతాలు వినపడి మెలకువ వచ్చింది. పదిమంది ఆడవారు కలిసి మేల్కొలుపులు పాడుతూ రాగాలాపన చేస్తున్నారు.

కళ్ళు తెరిచి ఆలోచిస్తూ లేచి కూర్చుంది కనకదుర్గ. ఇంతలో ఆడబిడ్డ సుడిగాలివలె పరుగెత్తి వచ్చి వదినగారిని కౌగలించుకున్నది. ఆ బాలికకు వదినగారన్న తగని ప్రాణం.

ఆ పిల్ల ఆ పాటలకు అర్థం చెప్పినది. అవి గురువుగారిని నిద్రలేపు మేల్కొలుపులట. ఆయన అక్కడ వున్నంత కాలం ప్రతిదినం ప్రభాత సమయాన యీ తంతు జరగవలసినదేనట.

కనక దుర్గ ముఖంలో ముందు విస్మయం, అంతలో ఆగ్రహం, అంతలో ఆవేశం తరంగాలవలె తరుముకొని వచ్చినవి. ప్రక్కలో ఒదిగిన పన్నెండేళ్ళ ఆడబిడ్డను చూచి చిరునవ్వు నవ్వి తనను తానే సమాళించుకుని లేచి నుంచుంది, కాలకృత్యాలు తీర్చుకుందుకు. నిగ్రహం ఆ పిల్లకు పుట్టుకతో అలవడిన విద్య.

ఆ తర్వాతింటినుండి కొన్నాళ్ళపాటు పుట్టింటికి తిరిగి వచ్చిన కనకదుర్గ యీ 'విచిత్ర విషయాలను' కళ్ళు పెద్దవిచేసుకుని మరీ చెప్పసాగింది. ఈ ఘట్టాలన్నీ వింటున్న నాకు తగని నవ్వు వచ్చింది కానీ, కనకదుర్గ యేదో లోతు తెలియని గాంభీర్యముద్రలో స్తబ్దయై కూర్చుని వుంది. ఆ బాలిక వివేకానందుని శిష్యురాలు.

కనకదుర్గ ఆవేదన నాకూ కొంత పంచియిచ్చిందేమో—హృదయం యేదో ఆలోచనతో నిండగా— యింటికి వెళ్లామని లేచాను, కనకదుర్గను తపస్సమాధిలో అలాగే వదలి. ★

# మిరియపు రాణి

(66 వ పేజీ తరువాయి)

రాజు బాతులజంటవైపు చూసేసరికి రెండూ ఒకదాని నొకటి ఒరిసి కూర్చున్నాయి. రాజు వెంటనే తన బాణంతీసి రెంటినీ కూల్చాడు. మరుక్షణంలోనే మిరియపురాణి ఎప్పటి అందాల రాణిగా నవ్వుతూ ప్రత్యక్షమయ్యింది.

రాజు మిరియపురాణిని తన తప్పు క్షమించి రాజభవనానికి రమ్మని ఎంతో బ్రతిమాలాడు. మిరియపు రాణిమీద నేరాలు చెప్పి చంపించిన దుర్మార్గుల నందరినీ శిక్షిస్తానని చెప్పాడు. కాని మిరియపు రాణి అంగీకరించలేదు.

సరిగ్గా ఆనాటితో రాక్షసునికి పన్నెండు ఏళ్ళ నిద్ర పూర్తయ్యింది. మిరియపురాణిని వెతుక్కుంటూ వచ్చి చూచి "చిట్టితల్లీ! నిన్ను విడిచి ఒక్క క్షణం కూడా వుండలేనమ్మా. మీ యిద్దరూ నాతో వచ్చెయ్యండి" అన్నాడు.

రాజు, మిరియపురాణి సంతోషంతో రాక్షసునితో వెళ్ళారు. రాక్షసుడు తన తోటలో మిరియపురాణికి ఒక చక్కటి భవనం కట్టించాడు. అందులో రాజూ, మిరియపురాణీ సుఖంగా కాలం గడుపుతూ వుంటే రాక్షసుడు వాళ్ళకే ఆపదా రాకుండా కాపాడుతూ కలకాలం జీవించాడు. ★

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras

# సాంబారమ్మ కథ

(18 వ పేజీ తరువాయి)

మీనాక్షి బి. ఏ., పాసయింది. మనిషి అందమైనది. చదువుకున్న పిల్లేమో వంటా పెట్టా అదీ ఖాత్రిగా చేతకాదు. ప్రొద్దున్న ఆలస్యంగా లేవడం, మొగవాళ్ళతోపాటు హిందూ పేపరు చదువుతూ కూర్చోవడం, బాగా పొద్దు ఎక్కిన తర్వాత స్నానం చెయ్యడం, బావగారితో మామగారితో సహా పంక్తిని కూర్చుని భోంచెయ్యడం, రాజకీయాలూ అవీ మొగాళ్ళతో చర్చించడం. సాంబారమ్మకు అరికాలుమంట ఎక్కించేసి, చదువుకున్న కోడలి నడత చూసి ఆ తర్వాత విచారించడం ప్రారంభించింది. మీనాక్షి వాళ్ళవాళ్ళు ఓ ఉద్యోగం చూశారు మీనాక్షికి. రెండువందలపైన జీతం మీద మొగుణ్ణి ఎలా ఒప్పించిందో ఎవ్వరికీ తెలియదు. మొత్తానికి ఉద్యోగానికి హైద్రాబాదు వెళ్ళిపోయింది. ఉన్న ఉద్యోగం వదిలేసి మొగుణ్ణి కూడా అక్కడికే రమ్మన్నదట. కోడలు ఉద్యోగం చెయ్యడం సాంబారమ్మకు సుతరామూ ఇష్టంలేదు.

మీనాక్షి పెళ్ళికిముందే ఓ షరతు పెట్టిందట—తను ఉద్యోగం చేస్తాననీ ఉద్యోగం చెయ్యడానికే తను చదువుకున్నాననీ. సాంబారమ్మ చిందులు తొక్కింది, అరిచింది, కొడుకును చీవాట్లు పెట్టింది. మొగునితో మొర పెట్టుకుంది. ఎవ్వరూ సాంబారమ్మ మాటలు వినిపించుకోనేలేదు. మండిపడింది—మీనాక్షి ఒకరోజున సామాను సర్దడం చూసి.

"అయితే వెళుతున్నావా?" అని అడిగిందట సాంబారమ్మ.

"మీతో ముందే చెప్పానుగా అత్తయ్యా? మీరూ రండి" అన్నదట మీనాక్షి. సాంబారమ్మ కోపంతో మండిపడిపోతూ మీనాక్షిని నానా మాటలు అన్నదట—"వెళ్ళడానికి వీల్లేదు" అన్నదట ఆఖరికి అధికారంగా. "ఎందుకు వీల్లేదు. ఆయన ఒప్పుకుంటే మధ్యన మీ కెందుకూ?" అంటూ నిర్లక్ష్యంగా బండి ఎక్కిందట మీనాక్షి.

ఆరోజునుంచీ సాంబారమ్మ ఇలాగ మారిపోయిందని రమ నవ్వుతూ ముగించింది.

మీనాక్షివల్ల సాంబారమ్మలో ఇంత మార్పు వస్తుందా! ఏమో! మరి కారణం ఇంతకన్నా కనపడదు. ★